## సరస్వతి అంత్య పుష్కరాల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

కాళేశ్వరం, ఏప్రిల్ 29, ప్రజాదర్బార్: మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మే21 మొదలుకొని జూన్1 వరకు జరుగు సరస్వతి నది అంత్య పుష్కరాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం రోజున దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, ధార్మిక సలహాదారు గోవింద హరి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఆర్జెసి రామకృష్ణారావు, ఆలయ కార్య నిర్వహణాధికారి యస్.మహేష్, చైర్మన్ మోహన్ శర్మ, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.


ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
గురువారం,ఏప్రిల్,30,2026
పేజీలు : 8


# మంత్రి సీతక్కకు ఉత్తమ సేవా పురస్కారం

## - పురస్కారం అందజేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు






ప్రజాదర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29: శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన ఈ ఘన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రి సీతక్కకు ఈ పురస్కారాన్ని అందజేశారు. వేలాది మంది విద్యార్థుల సమక్షంలో మంత్రి సీతక్క ఈ గౌరవాన్ని అందుకోవడం విశేషంగా నిలిచింది. ప్రజాసేవలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం మంత్రి సీతక్క అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొని మంత్రి సీతక్క సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానని మంత్రి సీతక్క తెలిపారు. ప్రజాసేవలో సుదీర్ఘ అనుభవం కలిగిన వెంకయ్య నాయుడు అంటే అందరికీ గౌరవమని, ఆయన సూచనలు దేశానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధనతోనే విజయాలు సాధ్యమని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని కృషి చేయాలని సూచించారు. విద్యార్థి దశలో కష్టపడితే జీవితాంతం గౌరవంగా జీవించవచ్చని, ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. చదువు మనిషి ఆత్మగౌరవాన్ని పెంచుతుందని, విద్యే శాశ్వతమని, దానిని ఎవరూ దొంగిలించలేరని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటూ, పదో తరగతితో చదువు ఆపిన తాను తరువాత మళ్లీ విద్యను కొనసాగించి ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం, పీహెచ్‌డీ పూర్తి చేశానని తెలిపారు. ప్రజాసేవలో కొనసాగుతూనే చదువును ఎక్కడా ఆపలేదని పేర్కొన్నారు. ములుగు జిల్లా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో తొలి స్థానంలో నిలవడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. టీచర్ల క్రమశిక్షణతో పాఠాలు బోధించడం, అప్పటి జిల్లా కలెక్టర్ దివాకర్ మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సుప్రసిద్ధ జర్నలిస్ట్ వెంకట్ నారాయణతో పాటు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

# విజయరత్నలో విజయోత్సవం

## - పదవ తరగతిలో రికార్డు ఫలితాలు

మేడిపల్లి,ఏప్రిల్29(ప్రజాదర్బార్) : కృషితో నాస్తి దుర్భిక్షం అన్న సామెతను మరోసారి సార్థకం చేస్తూ విజయరత్న పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 2026 ఎస్సెస్సీ ఫలితాల్లో అద్భుత విజయాన్ని నమోదు చేశారు. మారుతున్న కాలానుగుణంగా పరీక్షా విధానాలు,మూల్యాంకన పద్ధతులు మారినా విద్యార్థుల పట్టుదల,నిరంతర సాధన మాత్రం ఏమాత్రం తగ్గలేదని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.విద్యార్థుల్లో నిర్భయం, నిశ్చలత, నిరంతర అభ్యాసం వంటి లక్షణాలను పెంపొందించడంలో పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం చేసిన కృషి ఈ విజయానికి ప్రధాన కారణమైంది. లక్ష్యసాధన దిశగా రూపొందించిన బోధన పద్ధతులు, నిరంతర మూల్యాంకనాలు, మార్కుల ప్రాధాన్యతపై స్పష్టమైన అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. 592 మార్కులు జె.అక్షర సాయి,బి.సిరి,591 మార్కులు పి.వైష్ణవి, ఎస్.మహాలక్ష్మి,590 మార్కులు ఎన్.అక్షిత,ఎ.ధరణిలతో పాటు 590 పైగా మార్కులు సాధించిన వారు 6 మంది,580--589 మధ్య 20 మంది,570--579 మధ్య 45 మంది,560--569 మధ్య 36 మంది,550--559 మధ్య 24 మంది,540--549 మధ్య 26 మంది మొత్తంగా 540 పైగా మార్కులు సాధించిన వారు 157 మంది,500 పైగా మార్కులు సాధించిన వారు 253 మంది ఉండటం విశేషం.పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసి మరోసారి తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు కె.విజయసేనా రెడ్డి,ఎమ్.నరేంద్రనాథ్,ఎమ్. నర్సింహ్మారావు,కె.శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.విద్యార్థుల విజయంలో తల్లిదండ్రుల సహకారం కీలకమని వారు ప్రశంసించారు.అలాగే నిబద్ధతతో కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, సిబ్బందిని అభినందించారు.విద్యార్థులలో సత్ప్రవర్తన, స్వీయ నియంత్రణ, అభ్యాసంపై దృష్టి పెట్టిన యాజమాన్యం మార్గదర్శకత్వంతోనే ఈ విజయం సాధ్యమైందని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. విజయరత్న విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ విద్యా రంగంలో కొత్త శిఖరాలను అధిరోహించారు.



## ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



మెట్పల్లి టౌన్ ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్) జగిత్యాల జిల్లా బండలింగాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఎంపీడీఓ సురేష్ బండలింగాపూర్ సర్పంచ్ లక్ష్మి సంజీవ్ ఉపసర్పంచ్ రాకేష్ పటేల్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల పరిశీలనతో పాటు కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయడశీ జరిగింది.వేసవి కాలం దృష్ట్యా కార్మికులకు తగు జాగ్రత్తలు సూచించారు ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగలకుండా ఉండేందుకు వాటర్ బాటిల్స్ తీసుకెళ్లడం, తల పై క్యాప్ ధరించి ఎండ నుంచి కాపాడుకోవాలని డిహైడ్రేషన్ కు గురికాకుండా మొత్తంలో నీరు తీసుకోవాలని సూచించారు

## గణపురం యువతకు టీ షర్టు పంపిణీ చేసిన నేచర్ డైరీ ఫార్మ్ యజమాన్యం.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్29. గణపురం గ్రామ యువతకు నేచర్ డైరీ ఫార్మ్ యజమాని సతీష్ రావు బుధవారం రూ.6 వేల విలువ గల టీషీర్ట్ ను యువతకు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న యువతకు అవకాశాలు లేవు అని అన్నారు. అంతేకాక ప్రోత్సాహం ఉంటే ప్రతిభ వెలుగులోకి వస్తుంది." అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా యువత ఖాళీ సమయాన్ని వృథా చేస్తుంటారు.ఒక మంచి దిశ లేకపోతే అదే సమయం చెడు అలవాట్లకు, దారి తీయటానికి కారణమవుతుంది. నేచర్ డైరీ ఫార్మ్ సతీష్ గారు చేసిన ఈ చిన్న సహాయం వెనుక పెద్ద ఆలోచన ఉంది. వారి దృష్టిలో విద్య మాత్రమే కాదు, క్రీడలు కూడా విద్యలో భాగమే అని శరీరం బలంగా ఉంటేనే మనసు నిలకడగా ఉంటుంది అనే ఆలోచన పరులు. ఈ విషయం ఆయన చర్య ద్వారా స్పష్టంగా కనిపిస్తోంది. సతీష్ ఉంటే గ్రామీన ప్రాంతంలో నివసించే యువత క్రీడల్లో ఎంతో ప్రావీణ్యం సాధిస్తుందని స్పష్టమవుతుంది.యువతకు టీషీర్ట్ అందించినందుకు గ్రామీణ యువత ప్రత్యేక ధన్యవాదాలు తెలిచేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




# జనగణనలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనండి..

## - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
## - జనగణనలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్..




పటాన్ చెరు, ఏప్రిల్ 29, (ప్రజాదర్బార్): జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పటాన్ చెరులోని తన నివాసంలో స్వీయ జన గణనను ప్రారంభించారు. తనతో పాటు తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ అభివృద్ధికి జనగణన ఎంతో కీలకమని.. ఖచ్చితమైన వివరాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం సమర్థవంతమైన సంక్షేమ పథకాలు రూపొందించడంలో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించడం ద్వారా జనగణన ప్రక్రియ మరింత సులభతరమైందన్నారు. ప్రజలు యాప్ ద్వారా స్వీయ జనగణన సైతం చేసుకోవచ్చని తెలిపారు. అధికారులు ఇళ్లకు వచ్చిన సమయంలో పూర్తి వివరాలు అందించాలని.. ఎటువంటి గోప్యతకు చోటు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా బడుగు బలహీన వర్గాల జీవన స్థాయి ప్రమాణాలు, వెనుకబాటుతనం, విద్య స్థాయి, తదితర అంశాల పైన స్పష్టమైన సమాచారం లభిస్తుందన్నారు. ప్రజలు అందించే ప్రతి సమాచారం పూర్తి భద్రతతో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఏఆర్ఓ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

## -భూపాలపట్నం చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి-భూపాలపట్నం సర్పంచ్ తోలెం స్వప్న



పినపాక, ఏప్రిల్ 29, ప్రజాదర్బార్: ఉపాధి హామీ పనులను కూలీలు వినియోగించుకోవాలని పినపాక ఎంపీడీవో సంకీర్త్ పిలుపునిచ్చారు. పినపాక మండలం భూపాలపట్నం చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సంకీర్త్ బుధవారం పరిశీలించారు. కూలీలకు టెంటు, వాటర్ సదుపాయం, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ తెలిపారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపాలపట్నం సర్పంచ్ తొలేం స్వప్న భూపాలపట్నం చెరువు ఆక్రమణకు గురవుతుందని, చెరువు ఆక్రమణపై పంచాయతీ తీర్మానం చేసి పినపాక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశామని తెలిపారు. చెరువు ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో తక్షణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొలేం స్వప్న, ఉప సర్పంచ్ నిట్టా శిరీష, సీతంపేట సర్పంచ్ శివశంకర్, సెక్రటరీ సందీప్, కాంగ్రెస్ నాయకులు ఆరే లెనిన్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# భుత్వం ఇలాంటి శస్త్రచికిత్స శిబిరాలను నిర్వహించాలి.

## జిల్లా ఐఈ కోఆర్డినేటర్ సురేష్. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నిషాత్.



కురవి మహబూబాబాద్ ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్): మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సి) లో దివ్యాంగ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపును జిల్లా ఐఈ కోఆర్డినేటర్ సురేష్ ఆకస్మికంగా సందర్శించి మాట్లాడుతూ క్యాంపులో చిన్నారులకు అందిస్తున్న చికిత్స విధి విధానాలను స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో కూడా దివ్యాంగ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్యాంప్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు.మండల పరిధిలోని తల్లిదండ్రులు ప్రతి బుధవారం,శుక్రవారం రోజుల్లో నిర్వహించే ఈ ఉచిత ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఫిజియోథెరపీ వైద్యుడు డా.నిషాత్ మాట్లాడుతూ క్యాంప్ ద్వారా పిల్లల్లో గణనీయమైన శారీరక మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు.ముందుగా నడవలేని పిల్లలు ఇప్పుడు నడవగలుగుతున్నారని,చిన్న వయసులోనే చికిత్స అందిస్తే త్వరగా మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గతంలో ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు చేయించిన పిల్లలు ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని,ఇంకా కొంతమంది పిల్లలకు శస్త్రచికిత్స అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీరోలు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఇస్లావత్ లచ్చిరాం,ఐ.ఈ.ఆర్.పీలు మంగీలాల్, వీరందర్,సతీష్,కంప్యూటర్ ఆపరేటర్ విజయలక్ష్మి, మెసెంజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి పర్యటన,శానిటేషన్,డ్రైనేజ్,వీధి దీపాలపై అధికారులకు ఆదేశాలు

కీసర ఏప్రిల్ 29, ప్రజా దర్బార్:కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్‌లో బుధవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి ఐఏఎస్, కీసర కమిషనర్ వసంతతో కలిసి పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా దమ్మాయిగూడ,నర్సయ్య కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ,చంద్రపురి కాలనీ డివిజన్-2లోని కార్మిక నగర్ ప్రాంతాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా కాలనీలలో కొనసాగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించిన కమిషనర్, వీధి దీపాల సమస్యలు, చిన్నారుల పార్కుల పరిస్థితి, ఆస్తి పన్ను వసూళ్ల పురోగతి, అలాగే నిర్మాణంలో ఉన్న భవనాల స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు.అనంతరం స్థానిక కాలనీ వాసులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకుని,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని





అధికారులను ఆదేశించారు.చంద్రపురి కాలనీలోని కార్మిక నగర్‌లో డ్రైనేజ్ పనులను ప్రత్యేకంగా పరిశీలించిన కమిషనర్, పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఆదర్శ పాఠశాల ప్రభంజనం



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 29(ప్రజాదర్బార్): మండలం పరిధిలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ విద్యార్థిని పిల్లమర్రి సాయి శివాని పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 571 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.అదే పాఠశాలకు చెందిన మరికొంత మంది విద్యార్థినులు ఐలి జ్ఞానిక(562),జిల్లెల కీర్తన526),వెలిశాల అక్షయ(524),లు మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాయి శివాని తల్లిదండ్రులు విజయలక్ష్మి,రాములు వారసంతలో అల్లం,వెల్లుల్లి,ఉల్లిపాయల వ్యాపారం చేస్తూ తమ కుమార్తెను ఉన్నత విద్య కోసం చదివిస్తున్నారు.ఈ సందర్భంగా సాయి శివాని మాట్లాడుతూ, "తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చేందుకు ఐఏఎస్ లక్ష్యంగా కష్టపడి చదువుతాను" అని తెలిపింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల పోచయ్య యాదవ్ విద్యార్థినిని అభినందిస్తూ,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.సాయి శివానికి ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు,గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

## - ప్రభుత్వ విప్ ఆదేశాలతో గింజ కటింగ్ లేకుండా వడ్ల కొనుగోళ్లు. - మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు.

సుల్తానాబాద్, ఏప్రిల్ -29(ప్రజా దర్బార్) : మండలంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూసాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ మినీపాల ప్రకాష్ రావు హాజరు కాగా, ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు,సీఈఓ సంతోష్ ఘన స్వాగతం పలికి శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ప్రకాష్ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఆదేశాలతో ఎలాంటి గింజ కటింగ్ లు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు విధిగా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యాచర్ వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు. రైతులు ఆరుగాలం



శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని ప్రజా ప్రభుత్వం రైతులకు అం డగా ఉందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో పాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిధుల జాప్యం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 29: భువనగిరి మున్సిపల్ పరిధిలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లోపాలు వెలుగుచూస్తున్నాయని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం హౌసింగ్ శాఖ జిల్లా అధికారులకు ఆయన వినతిపత్రం అందజేశారు.పథకం కింద 521 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కాగా,కొంతమంది మాత్రమే నిర్మాణం పూర్తి చేసుకున్నారని తెలిపారు. ఒక్కో లబ్ధిదారుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం విడతల వారీగా అందించాల్సి ఉన్నప్పటికీ,కేంద్ర నిధుల విడుదలకు అవసరమైన జియోట్యాగింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం కారణంగా మూడో విడత నిధులు ఆలస్యమవుతున్నాయని విమర్శించారు.దీంతో నిర్మాణంలో ఉన్న ఇళ్లు నిలిచిపోగా,లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే అన్ని ఇళ్లకు జియోట్యాగింగ్ పూర్తి చేసి నిధులు విడుదల చేయించాలని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్,8వ వార్డు కౌన్సిలర్ తాహరా మజార్ (బబ్లూ),కుతాడి సురేష్,ఇటికల దేవేందర్ మాదిగ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం...

## - ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ.

సుల్తానాబాద్, ఏప్రిల్ -29(ప్రజా దర్బార్) : మండలంలోని స్వర్గీయ తాళ్లపల్లి ఆగయ్య గౌడ్ స్మారకార్థం తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బిరుదు కృష్ణ మాట్లాడుతూ, గత 8 సంవత్సరాలుగా తన తండ్రి స్మారకార్థం ప్రజలకు సేవలందిస్తూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ను అభినందనలు తెలుపుతున్నానని, ప్రస్తుత కాలంలో భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రజలు ఇంకుడు గుంతలు తవ్వుకోవడం ద్వారా నీటి సంరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ గర్రెపల్లి పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మహ్మద్ రఫీక్,




సాజిద్, నాంపల్లి, రమేష్, ఎస్‌పి రాజయ్య, ఆటో డ్రైవర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మోడల్ స్కూల్‌కు ఘన ఫలితాలు.. 97% ఉత్తీర్ణత.. మెరిసిన విద్యార్థులు...






చేవెళ్ల, ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ఈ ఏడాది ఎస్సెస్సీ ఫలితాల్లో పాఠశాల 97 శాతం ఉత్తీర్ణత సాధించి విశేష గుర్తింపు పొందింది. మొత్తం 99 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా,అందులో 97 మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలతో ఆకట్టుకున్నారు. 550 మార్కులకు పైగా 11 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచగా, 500 మార్కులకు పైగా 22 మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన వారిలో కే. వైష్ణవి 573 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, బి. హర్షిత 571, వై. వైష్మవి 564, ఎం. స్ఫూర్తి రెడ్డి 562, జి. అక్షిత 558, ఎం. రుచిత 553 మార్కులు సాధించి ముందంజలో నిలిచారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్, ఎంఈఓ రామ్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగానే ఈ స్థాయి విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు.

# పెట్రోల్, డీజిల్ కొరత లేదు:జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్29(ప్రజాదర్బార్) జిల్లాలో పెట్రోల్,డిజిల్ కు ఎలాంటి కొరత లేదని , వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు పెట్రోల్ పంపుల యాజమాన్యంతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా, ధరల ప్రదర్శన, మరియు వినియోగదారులకు అందిస్తున్న సేవల నాణ్యతపై జిల్లా కలెక్టర్ పెట్రోల్ పంపుల యాజమాన్యం తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంధన సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్టాక్ లోపాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలను స్పష్టంగా ప్రదర్శించడం, వినియోగదారులకు సరైన కొలతలతో ఇంధనం అందించడం, మరియు ఎటువంటి అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా లో ఉండే పెట్రోల్ పంపుల వద్ద తహసిల్దార్, పోలీస్ సిబ్బంది తో కమిటీ ఏర్పాటు చేసి అన్ని పెట్రోల్ పంపుల వద్ద పర్యవేక్షణ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. వినియోగదారులకు మర్యాదపూర్వక సేవలు అందించడం పై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఎటువంటి ఇంధన కొరత లేకుండా సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్ పి రాము నాయక్, డి ఎస్ ఓ సుదర్శన్, ఆర్ టి ఓ వెంకట్ రెడ్డి, పెట్రోల్ పంపుల యజమానులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ




ప్రజాదర్బార్, కరీంనగర్ : బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పారమిత ఉన్నత పాఠశాలవిద్యార్థులు ఎప్పటిలా అత్యున్నత ఫలితాలు సాధించారు. పారమిత విద్యా సంస్థ స్థాపించి 30 సంవత్సరాలైన సందర్భంగా ఈ అత్యుత్తమ ఫలితాలు యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విద్యార్థులకు ఆనందాన్నిచ్చింది. ఈ ఫలితాలు పారమిత యొక్క ఒకే ఒక స్టేట్ బోర్డు బ్రాంచ్‌కు సంబంధించినవి. పారమిత స్థాపించిన మొదటి నుండి ప్రతి యొక్క విద్యార్థి ప్రతిభను మెరుగుదిద్దడం అన్నది పాఠశాల యొక్క సిద్ధాంతం. 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతి యొక్క విద్యార్థి ప్రతిభ ముఖ్యమని పారమిత పాఠశాల మరియు యొక్కసారి చాటి చెప్పింది. 2025-26 పదవ తరగతి ఫలితాలు దీనికి అద్దం పడుతున్నాయి. ఇట్టి ఫలితాలలో రాచమల్ల ఆధ్య 583 మార్కులు , రామక కార్తికేయ 583 మార్కులు, గట్టు సంప్రీతి 582 మార్కులు సాధించగా 84 మంది విద్యార్థులు 90శాతం పైగా, 173 మంది విద్యార్థులు 80శాతం పైగా, 198 మంది విద్యార్థులు 70శాతం పైగా, 99 శాతం విద్యార్థులు 60 శాతం పైగా సాధించారు. ఈ ఫలితాలలో గణిత, సాంఘీక శాస్త్రం, తెలుగు లో 100 కు వంద మార్కులు ఆంగ్లం మరియు సామాన్య శాస్త్రంలో 99,హిందీలో 98 మార్కులు సబ్జెక్టు వారిగా అత్యధిక మార్కులు విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రస్మిత, వినోదరావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యా యులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్త శ్రీనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదిలో.. కాళేశ్వరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ



కాళేశ్వరం, ఏప్రిల్ 29, ప్రజాదర్బార్:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జడ్పీహెచ్ఎస్ లో 10వ తరగతి విద్యార్థుల ఫలితాలు అద్భుతంగా నిలిచాయి. పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. మొత్తం 23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ అందరూ ఉత్తీర్ణత సాధించారు. 545 మార్కులతో ఎన్.అక్షయ మొదటి స్థానంలో నిలవగా తర్వాత స్థానంలో వి.నవ్యశ్రీ(530), కె.రమణి(508) మార్కులు సాధించారు. తమ పిల్లలు మంచి మార్కులతో ఉత్తీర్ణులవ్వడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## పదో తరగతి ఫలితాల్లో పుల్కల్ విద్యార్థినుల ప్రభంజనం: మండల టాపర్‌గా అలిష్బా ఉన్నీసా

పుల్కల్,ఏప్రిల్29(ప్రజాదర్బార్) బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పుల్కల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మార్కులు సాధించి తమ పాఠశాలలకు మరియు తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో చదువుతున్న అలిష్బా ఉన్నీసా 600 మార్కులకు గాను 566 మార్కులు సాధించి 94.33% తో మండల టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా, పుల్కల్ జడ్పీహెచ్ఎస్ (గ్రాసూ)పాఠశాలకు చెందిన కల్లపల్లి సాయి వర్ష 564 మార్కులు (94.00%) సాధించి మండలంలో రెండో స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. మండల స్థాయిలో మొదటి రెండు స్థానాలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులే దక్కించుకోవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.



# చలివేంద్రాలు దాహార్తి నియంత్రణకు దోహదం : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి, ఏప్రిల్ 29, (ప్రజాదర్బార్): చలివేంద్రాలు దాహార్తి నియంత్రణకు ఎంతో దోహదం చేస్తాయని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సినీ పోలీస్ దగ్గర ఏంఎస్ఎస్ ఓ జివిన్ని సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబాన్న జ్ఞాపకా ర్థం చలివేంద్రం, మజ్జిగ కేంద్రం, పుచ్చపండ్లు పంపిణీ కేంద్రాన్ని మైనంపల్లి హనుమంత రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాల ను ఏర్పాటు చేయటం అవసరమని నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంక టేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, సిరిగిరి నర్సింగ రావు, సంపత్ గౌడ్, వినోద్



యా దవ్, రాందా స్ సంతోష్ ముదిరాజ్, కన్నా, యాదగిరి, ఇస్త్రారి, శ్రీరామ్ యాదవ్,బ్రహ్మయ్య, పిట్ట ల నాగరాజు,సయ్యద్ మబ్బు, సురేష్ సింగ్, సందీప్ గౌడ్,ఆశా, శారద, వినయ్ గౌడ్, పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంబించిన మరుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి.

మోమిన్ పేట ,ఏప్రిల్ 29 ప్రజా దర్బార్. రైతులకు మద్దతు ధర కల్పిస్తూ వారి పంటలకు సరైన మార్కెట్ సౌకర్యం అందించేందుకు మోమిన్‌పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటను మధ్యవర్తులకు కాకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. రైతులు ఈ మొక్కజొన్న కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని లాభపడాలని కోరారు. ఈ



కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్, సీఈవో శేఖర్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సురేందర్, సర్పంచ్ శివ, నాయకులు సుభాష్ గౌడ్, చంద్రయ్య, ఏరాజ్ పాషా, మైపాల్, ఎజాజ్ పటేల్, వెంకటేశం, సత్యనారాయణ గౌడ్, పిఏసిఎస్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 29, భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి రూరల్ మండలంలోని వెూరంచపల్లి గణపురం మండలంలోని కర్కపల్లి, గాంధీనగర్, మైలారం గ్రామాలలో బుధవారం పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర రూ. 2389/ – రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా డి.ఎస్. ఓ,డి ఎం,సివిల్ సప్లై అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సామూహిక వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే.



రేగొండ, ప్రజాదర్బర్ ఏప్రిల్ 29. రేగొండ మండలంలోని కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అయిలి మారుతి ప్రో.జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 35 జంటల సామూహిక వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదిస్తూ, సమాజంలో సామూహిక వివాహాలు ఆర్థికంగా బలహీన వర్గాలకు ఎంతో ఉపయుక్తమని,ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, చక్రవర్తి ఆసుపత్రి ఎండి డాక్టర్ తరుణ్ రెడ్డి, అయిలి మారుతి ,అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన బీచుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు.

ఎర్రవల్లి ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి గురుకుల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్, నేడు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో 75 మంది పరీక్షకు హాజరు కాగా 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది అందులో 551 నుండి 600 లోపు 27 మంది విద్యార్థులు, 501 నుండి 550 మధ్యలో 38 మంది, 450 నుండి 500 మధ్యలో 7,450 మార్కులకు తక్కువగా 3 జోగులాంబ గద్వాల జిల్లాలోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచి ట్లు బీచుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసు తెలియజేశారు విద్యార్థులకు వారి ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు సహకరించిన సిబ్బందికి ప్రిన్సిపాల్ శ్రీనివాసు అభినంద నలు తెలియజేయడం జరిగింది. అందులోవిద్యార్థులు 600 మార్కు లకు గాను కోలే అశోక్, పి సాంబశి వుడు, ఎస్ స్టీవెన్ సన్, పానుగంటి రిషి, వి తరుణ్ తేజ, మూడవత్ చరణ్, కే అఖిల్ 581, 569,569,568,568,566 100% ఉత్తీర్ణత సాధించి అద్భుతమైన ఫలితాలు సాధించడం జరిగింది ఇట్టి విషయం పై ఉన్నతాధికారులు ప్రిన్సిపాల్ కు అభినందనలు తెలి యజేయడం జరిగింది.



# ప్రజాదర్బార్ దినపత్రిక ఎఫెక్ట్....

## తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఓటీపీల గోల్మాల్ కథనానికి స్పందించిన పౌరసరఫరాల అధికారులు. - పెట్రోల్ గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు-పౌరసరఫరాల శాఖ డిటి పెనక సత్యనారాయణ.

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఓటీపీల గోల్మాల్ అను కథనం ఏప్రిల్ 26 శనివారం రోజు ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రసిద్ధమైన కథనానికి ఎట్టకేలకు 3వరోజు స్పందించిన పౌర సరఫరాల శాఖ డిటి పెనక సత్యనారాయణ, డిసిఐసి జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ తో కలిసి తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ తో పాటు పట్టణ కేంద్రంలోని పలు పెట్రోల్ బంకులను బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీలో గోదాము ను పరిశీలించి సిలిండర్ను తూకం వేసి పరిశీలించారు. పెట్రోల్, గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ డీటీ పెనక సత్యనారాయణ తెలిపారు.ఇంధనం కోసం వచ్చిన వినియోగదారులతో ముఖాముఖి మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు





గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకావద్దని, పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆయిల్ కంపెనీ వారిని సంప్రదించి స్టాక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించవద్దని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయాలన్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పది ఫలితాల్లో రాధిక స్కూల్ ప్రభంజనం - జిల్లాలో ప్రథమ స్థానం

పినపాక, ఏప్రిల్ 29, ప్రజాదర్బార్: పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులో ఉన్న రాధిక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. విద్యార్థిని లింగాల కల్పితా రెడ్డి 586/600 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.

మొత్తం 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. వీరిలో 23 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి మరోసారి మండలంలో రాధిక స్కూల్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, మండలంతో పాటు జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించడం రాధిక స్కూల్కే సాధ్యమైందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కొత్త విద్యా విధానాలతో ప్రతి సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. పాఠశాల డైరెక్టర్లు చింతకుంట జయసింహారెడ్డి, సంపత్ రెడ్డి, ప్రిన్సిపల్ సాజీవన్, ఇంచార్జ్ హిమబిందు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. అలాగే తల్లిదండ్రుల సహకారం కూడా ఈ విజయానికి కీలకమని పేర్కొన్నారు.



## జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన

# ఆసుపత్రిలో అధ్వాన పరిస్థితులు రోగుల ఆవేదన

జగిత్యాల, ఏప్రిల్ 29, (ప్రజాధర్బార్) జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు సరైన సేవలు అందకపోవడంతో తీవ్ర అసౌకర్యాలు ఎదురవుతున్నాయి. ఆసుపత్రిలో కనీస సదుపాయాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఈసీజీ పరీక్షలు నిర్వహించిన తర్వాత రిపోర్టులు ఇవ్వడానికి అవసరమైన పేపర్లు లేకపోవడం పరిస్థితి దారుణంగా మారింది. దీంతో ఆసుపత్రి సిబ్బంది రిపోర్టులను ప్రింట్ రూపంలో ఇవ్వకుండా, మొబైల్ ఫోన్లలో ఫోటోలు తీసి రోగులకు చూపిస్తూ పంపిస్తున్నారు. ఇదే పరిస్థితి ఎక్స్‌రే రిపోర్టుల విషయంలో కూడా కనిపిస్తోంది.

ప్రింట్ ఇవ్వకుండా ఫోటో తీసి పంపించడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇంకా కెమెరా ఫోన్లు లేని పేద రోగుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వారికి రిపోర్టులు ఇవ్వకుండా డాక్టర్‌కు పంపించాం అంటూ సిబ్బంది తిరస్కరిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. దీంతో వైద్య సేవలు పొందడంలో ఆలస్యం





జరుగుతోంది. మరోవైపు ఆసుపత్రిలో అవసరమైన మందులు కూడా అందుబాటులో లేవని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మోనోసెఫ్ వంటి యాంటీబయోటిక్ ఇంజక్షన్లు స్టాక్‌లో లేకపోవడంతో, బయట మెడికల్ షాపుల నుండి కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇది పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం మోపుతోంది. ఈ పరిస్థితులపై రోగులు, వారి బంధువులు, స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందాల్సిన సేవలు అందకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి వైద్య సేవలను మెరుగుపరు స్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, భూమి స్థాయిలో పరిస్థితులు ఇలా ఉండటం బాధాకరమని స్థానికులు అంటున్నారు. వెంటనే చర్యలు తీసుకుని ఆసుపత్రిలో సదుపాయాలను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

## పది ఫలితాల్లో అల్వాల్ మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 87.58 శాతం ఉత్తీర్ణత

SSC RESULTS-2026- ALWAL MANDAL

| S.No | UDISE Number | School Name | Total Appeared | No.of Passed | Pass Percentage | Above >500 marks-student names |
|---|---|---|---|---|---|---|
| 1 | 36210700360 | ZPHS BOYS ALWAL | 61 | 49 | 80.33% | |
| 2 | 36210700361 | ZPHS GIRLS ALWAL | 84 | 75 | 89.29% | M manisha(538),KV Yashaswini (537) |
| 3 | 36210700362 | ZPHS KOWKOOR | 38 | 36 | 94.74% | Pranay-558, Kathyani-548 |
| 4 | 36210700363 | ZPHS YAPRAL | 72 | 67 | 93.06% | S.vayshnavi.538 |
| 5 | 36210790206 | ZPHS MACHABOLLARAM | 35 | 28 | 80.00% | Heighest-503 |
| 6 | 36210790214 | ZPHS DODDIALWAL | 32 | 27 | 84.38% | Shaik Fouzia 527, C Eshika 508 |
| TOTAL | | | 322 | 282 | 87.58% | |

SSC 2026- RESULT - ALWAL MANDAL

| S.No | Management | No of schools | Total Appeared | Pass | Fail | Abstentee | Pass % |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Private School | 38 | 1233 | 1192 | 38 | 3 | 96.67% |
| 2 | Zilla Parishad | 6 | 323 | 282 | 40 | 1 | 87.31% |
| Total | | 44 | 1556 | 1474 | 78 | 4 | 94.73% |

అల్వాల్, ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్) : పదవ తరగతి (రూాజ) ఫలితాల్లో అల్వాల్ మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. 322 మందిలో 282 మంది ఉత్తీర్ణత సాధించగా, మొత్తం ఉత్తీర్ణత శాతం 87.58 శాతంగా, ప్రైవేటు పఠశాలల్లో 96.67 శాతంగా నమోదైందని ఎంఈవో మురళీకృష్ణ తెలిపారు. పాఠశాలల వారీగా ్నూూ కౌకూర్ 94.74 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, యాప్రాల్ 93.06 శాతంతో గర్ల్స్ అల్వాల్ 89.29 సాయంతో ఫలితాలు సాధించాయని. పలువురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషి వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఎంఈవో వెల్లడించారు.

## పెంటన్నగూడెం విద్యార్థిని అమూల్యకు పదవ తరగతిలో మెరుగైన ఫలితం

పినపాక, ఏప్రిల్ 29, ప్రజాదర్బార్: పినపాక మండలం సీతారాంపురం పంచాయతీ పరిధిలోని పెంటన్నగూడెం గ్రామానికి చెందిన గుమాసు అమూల్య పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచింది. టి.జి.ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ (జి) పాఠశాల, పాల్వంచలో చదువుతున్న పదవ తరగతి అమూల్య (హాల్ టికెట్ నంబర్ 2609104794) 544 మార్కులు సాధించింది. తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, కళావతి తమ కుమార్తె సాధించిన ఫలితంపై ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్ అనిత,గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు అమూల్యను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# చండూరు మండలంలో గాంధీజీ విద్యా సంస్థల ప్రభంజనం

## మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థులు!

?చండూరు, ఏప్రిల్ 29 ( ప్రజా దర్బార్) చండూరు మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యా సంస్థ మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుకున్నాయి. బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చండూరు మండలంలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించి, మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. ?నల్గొండ జిల్లా చండూరు పరిసర ప్రాంత విద్యార్థులు చదువులో వెనుకబడకుండా, అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసిస్తున్నారని ఈ ఫలితాలు నిరూపించాయి. విద్యార్థుల కఠోర శ్రమకు, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణకు ఈ విజయం నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు.?ఈ విద్యా సంవత్సరంలో మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన 'టాప్ ర్యాంకర్లు' వీరే:-కె. దీక్షిత (లక్కినేనిగూడెం): 600కు 588 మార్కులు,- ఎస్. అక్షర ( చండూర్): 600కు 580 మార్కులు,- కె. దివ్య ( ఎడవల్లి ): 600కు 579 మార్కులు,- టి. జయశ్రీ ( చండూర్): 600కు 575 మార్కులు,- ఎ. శిరీష (జోగిగూడెం):




600కు 573 మార్కులు,- బి. ఐశ్వర్య ( చండూరు): 600కు 572 మార్కులు,- ఎన్. కుమారస్వామి ( కల్వకుంట్ల): 600కు 571 మార్కులు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, "మండల స్థాయిలోనే మొదటి స్థానాన్ని సాధించడం మాకు ఎంతో గర్వకారణం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే మా లక్ష్యం. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు మా ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు," అని తెలిపారు.-స్థానిక ప్రజలు మరియు మేధావులు గాంధీజీ విద్యా సంస్థల కృషిని అభినందిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు..

## -మునిసిపల్ సర్వీస్ సమావేశంలో పాల్గొన్న ఎంపీ, మున్సిపల్ చైర్ పర్సన్.-49 వార్డుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 29: అదిలాబాద్ మున్సిపాలిటీలో 50 లక్షల రూపాయలతో వేకిల్ రిపేరింగ్ షెడ్డు, వాటర్ వాషింగ్, మున్సిపాలిటీ సొంత గ్యారేజ్ కొరకు నిధులు కేటాయించడం జరిగిందనీ, రాబోయే రోజుల్లోనూ మునిసిపాలిటీ పరిధిలో కాలనీలలో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ ఎంపీ జీ నగేష్ అన్నారు. అదేవిధంగా అన్ని కమ్యూనిటీలకు సంబంధించిన స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాల కోసం కూడా నిధులు కేటాయించడం జరిగిందనీ తెలిపారు. వాటర్ రిపేరింగ్ కొరకు స్ట్రీట్ లైట్లు, అన్ని మున్సిపాలిటీ మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించినట్లు తెలియజేశారు. బుధవారం ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో పలువురు సభ్యులు వారి వారి కాలనీలలో నెలకొన్న సమస్యలను సభా దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ వర్కర్స్ శాలరీలో కొరకు నిధులు కేటాయించడం జరిగిందని



ఎంపీ తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలో ఎక్కడ నీళ్ల, శానిటేషన్, లైట్ల సమస్యలు తలెత్తకుండా నిధులు వెచ్చించడంజరుగుతుందని..అదిలాబాద్ పట్టణంలో ఎక్కడ ఏ సమస్యలున్న మా కౌన్సిలర్ల దృష్టికి గాని, మా దృష్టికి గాని తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష అన్నారు.అదేవిధంగా ఎలక్ట్రిసిటీ విషయానికొస్తే వంగిన పోల్లో , మిడిల్ పోల్లో , థర్డ్ వైరు , కొత్త ట్రాన్స్ఫార్మర్ల గురించి ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియజేశామని...రాబోయే వర్షాకాలం దృశ్య 49 వార్డులో ఎలక్ట్రిసిటీ సమస్యలు రాకుండా చూడాలని కోరారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులకు కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ అదేవిధంగా అన్ని సర్టిఫికెట్లు తొందరగా చేయాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో వస్తున్న పెన్షన్ల దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు తయారులు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తెలిపారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది, ఎలక్ట్రిసిటీ సిబ్బంది , డిఆర్డిఏ సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు అవసరం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జరిగిన రోడ్డు భద్రతా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల తగ్గింపులో రహదారి భద్రతా చర్యలు కీలకమని పేర్కొన్న కలెక్టర్,మానవ తప్పిదాలు,అతివేగం కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.రుంబుల్ స్ట్రిప్స్,సూచిక బోర్డులు,స్పీడ్ లిమిట్ బోర్డులు,బ్లింకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సీటు బెల్ట్, హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేయాలని సూచించారు.విజయవాడ--వరంగల్ హైవేపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ అవసరమైన చోట స్పీడ్ లిమిట్ బోర్డులు,లైటింగ్,బారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణారెడ్డి,ఆర్ అండ్ బి అధికారి సరిత,ట్రాన్స్‌పోర్ట్ అధికారి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను అందజేసిన సబితా ఇంద్రారెడ్డి



ప్రజాదర్బార్. కందుకూర్ ఏప్రిల్. 29 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.మహిళల్ని అన్ని విధాల మోసం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ.అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. అన్నారు కందుకూరు మండలంలో అర్హులైన 257 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను ఎంఎల్ఏ సబితా ఇంద్రారెడ్డి పంపిణి చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు కాలేదని విమర్శించారు కోటి మంది మహిళలను కోటీశ్వరున్నిచేస్తా మని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇప్పటివరకు ఎంతమంది ని కోటేశ్వరుల స్థాయికి తీసుకెళ్లారు ప్రజలకు చెప్పాలి అని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా స్తంభించిపోయిందని అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు కనిపించడం లేదని ఆమె ఆరోపించారు ప్రజలకు అరచేతుల స్వర్గం చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం ఎమ్మార్వో సర్పంచులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు.తదితరులు పాల్గొన్నారు

# - ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేయరాదు.

చౌదర్ గూడా ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్):- పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో 130 సర్వే నెంబర్ లో 5 ఎకరాల ఐదు గుంటల పొలం ఉంది.ఆ యొక్క పొలంలో స్కూల్ స్థలం రెండు ఎకరాలు ఉంటుంది మిగతా స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. ఎస్ డి ముంతాజ్ ఎస్ డి రబ్బాని ఇలా మైనార్టీలు తదితరులు కబ్జాలు చేస్తున్నారు ఈ విషయం ఎమ్మార్వో దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఆ స్థలాన్ని డిజిటల్ సర్వే చేసిన ఆ యొక్క స్థలం మొత్తం 130 సర్వేనెంబర్ రెవెన్యూ ల్యాండ్ లో ఉండడం జరిగింది. ఎమ్మార్వో ఈ యొక్క స్థలంలో ఎలాంటి హక్కులు ఎవరికి ఉండవు అక్రమ కట్టడాలను తొలగిస్తామని చెప్పారు. సర్వే రిపోర్ట్ లు కూడా ఇవ్వడం జరిగింది. ఆ స్థలంలో గవర్నమెంట్ కు సంబంధించిన నిర్మాణాలు మాత్రమే చేయాలని హాస్పిటల్స్ స్కూల్స్ పంచాయతీ ఆఫీసులు లాంటివి చేయాలి అక్రమ గృహ నిర్మాణాలు చేయడానికి వీలు లేదని ఎమ్మార్వోకు రాతపూర్వకంగా తెలియజేశామని జనసేన పార్టీ మండల ఇంచార్జ్ రామకృష్ణ తెలిపారు.

## ఉపాధి హామీ పథకం కూలీలకు నీడ సౌకర్యం కల్పించాలి:డి ఆర్ డి ఒ నాగ పద్మజ



దుగ్గొండి (ప్రజాదర్బార్) ఏప్రిల్ 29మండలం లోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధి లో ఉపాధి హామీ పథకం లో భాగంగా ఊర చెరువు పూడిక తీత పని ప్రదేశాన్ని డి ఆర్ డి ఒ నాగ పద్మజ క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. వర్క్ సైడ్ ఫెసిలిటీస్ కి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉపాధి కూలీలకు తగిన నీడ సౌకర్యం కల్పించాలని మండల అధికారులకు సూచించారు. ఈ పథకం లో ఎక్కువ మంది పని కి వచ్చే విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రతి 40 మందికి ఒక మేటును నియమించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు ఒ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ వో లెక్కల అరుంధతి , సర్పంచ్ కన్నం హాలీమఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, టిఏ మౌనిక, పంచాయతీ కార్యదర్శి కొండల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఐకెపి వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భరోసా టీం అవగాహన సదస్సు...

సుల్తానాబాద్, ఏప్రిల్ -29(ప్రజా దర్బార్) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (90 రోజుల కార్యక్రమం)లో భాగంగా సుల్తానాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో భరోసా టీం ఆధ్వర్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత కాలంలో మోసగాళ్లు వివిధ రకాల మాయమాటలతో మహిళలు, యువతులను మోసం చేస్తున్న నేపథ్యంలో నేరాల నియంత్రణలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. అప్రమత్తతతో వ్యవహరించడం ద్వారా అనేక నేరాలను ముందుగానే అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా లింగ వివక్షత లేకుండా పిల్లల పెంపకం అవసరాన్ని వివరించడంతో పాటు బాల్య వివాహాల నిర్మూలనపై దృష్టి సారించారు. సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని, తెలియని నంబర్ల నుంచి వేధింపులు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు ఎదురైనపుడు మహిళలు ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా భరోసా సెంటర్ సేవలు, మహిళలు, పిల్లలకు అందిస్తున్న సహాయ సదుపాయాలు,

# విద్యార్థులకు ఫీజు రియంబ ర్స్మెంట్ బకాయిలు విడుదల చెయ్యండి

### - చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం-అక్రమ నిర్బంధాలతో ప్రజాపా లనను కొనసాగించలేవు-బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్ ): -బీఆర్ఎస్వి రాష్ట్ర పిలుపుమేరకు మూడవరోజు ఫీజు రియాంబర్స్ మెంట్ విషయంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్ల య్య ముందస్తు అరెస్ట్. జోగులాం బ గద్వాల జిల్లాలో ఉండే ప్రవేటు కలశాలలు పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని అవాలంబిస్తూ బిఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్ల య్య ను బంద్ కు పిలుపు నివ్వడంతో పోలీసులు గద్వాల జిల్లా కేంద్రం లో డి ఎస్పీ కార్యాలయం సమీ పంలో ముందస్తు అరెస్ట్ చేసి పోలీ సు స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ.. అరెస్ట్ లు చేసినంత మాత్రాన నిజాలను దాచలేరనీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి విద్యార్థుల జీవితాలతో చల గా టమాడుతున్నారని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బీఆర్ఎస్వి పిలుపునిచ్చిన




పిలుపును కళాశాలల బంద్ను భగ్నం చేయడం కోసం విద్యార్థి నాయకులను అరెస్ట్ లు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం నకు సిగ్గు చేటు అని అన్నారు. విద్యార్థుల సమ స్యలను పరి ష్కరిం చాల్సింది పోయి, ఇలా అరెస్టులతో భయ భ్రాంతులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనం. అరె స్టులకు భయపడే ప్రసక్తే లేదు.. ఫీజు రియంబర్స్మెంట్ విడుద లయ్యే వరకు విద్యార్థుల కోసం మా పోరా టంను కొనసాగిస్తామని అన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు మోసంనిరు ద్యోగ భృతి పెద్ద మోసం జాబ్ క్యాలెండర్ పెద్ద జోక్ ఈ రాష్ట్రంలో 13 లక్షల విద్యార్థులకు పదివేల కోట్లపైగా బకాయిలు ఉన్నాయి తక్షణమే ఫీజు రియం బర్స్మెంట్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం ప్రభుత్వాన్ని మెడల్ వంచు తామని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రంగ స్వామి, అనస్ ఉన్నారు.

# మే డే వారోత్సవాలను జయప్రదం చేయాలి

### -కార్మిక సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం అవసరం: ఎండీ ఇమ్రాన్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్, ఏప్రిల్ 29: మే డే వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మే డే స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. బుధవారం భువనగిరిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 141వ మే డే వారోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ, మే డే ప్రపంచ కార్మికుల పోరాటాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. 1886 మే 1న అమెరికా, చికాగోలో 8 గంటల పని దినం కోసం జరిగిన సమ్మె చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రస్తుతం కార్మికులు కాంట్రాక్ట్ విధానం, తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేమి వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కనీస వేతనం ?26 వేలుగా నిర్ణయించడం,




కనీస పెన్షన్ ?5 వేలుగా అమలు చేయడం, 4 లేబర్ కోడ్ల రద్దు వంటి డిమాండ్లపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా కార్మిక అడ్డాల్లో జెండాలు ఎగురవేసి, చరిత్రను వివరించి జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, సామల భాస్కర్, పుట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో వేదవ్యాస హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్29(ప్రజాదర్బార్):తెలంగాణ ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదవ తరగతి 2026 ఫలితాలలో కాల్వ శ్రీరాంపూర్ మండల

కేంద్రానికి చెందిన ప్రైవేట్ పాఠశాల వేదవ్యాస హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాల విద్యార్థిని విజయగిరి లక్ష్మీ ప్రణతి (554), మార్కులతో మండల టాపర్గా నిలిచింది. అలాగే తిర్రి నివేదిత(532), జునుమాల అక్షిత (523), కారేంగల హన్సిని(502) మార్కులు సాధించారు. పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల కరెస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్, డైరెక్టర్ గుర్రం దివాకర్ లు మాట్లాడుతూ.. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు



# శాయంపేట మండలంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

శాయంపేట ప్రజాదర్బార్ ఏప్రిల్ 29 : శాయంపేట మండలంలో విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా జడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ మార్కులు సాధించి మండల స్థాయిలో సత్తా చాటారు. ఈ పాఠశాలకు చెందిన బాసని అన్విత 560 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, శివరాత్రి దీవెన 532 మార్కులు, ఎండి రేష్మ 526 మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారు. అదేవిధంగా, ఈ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇక టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థిని వర్ష హాసిని 581 మార్కులు సాధించగా, కేజీబీవీకి చెందిన హర్షిత 568 మార్కులు, నవోదయ హై స్కూల్ విద్యార్థిని కానుగుల నేత్ర 562 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల





ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల క్రమశిక్షణ, అంకితభావం, ఉపాధ్యాయుల శ్రద్ధ, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయి.

# జోగులాంబ జిల్లాలో 93.93% ఉత్తీర్ణత:జిల్లా కలెక్టర్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్): పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 93.93% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 29వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 8037 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో బాలురు 3,548 మంది, బాలికలు 4001 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. బాలికలు 95.49 శాతం, బాలురు 92.23%తో ఉ త్తీర్ణత సాధించడం జరిగిం దన్నారు. పదవ తరగతి మార్చి 2026 పరీక్షల ఫలితాలను అభ్యర్థులు నిర్దేశిత వెబ్సైట్లో ఇంటర్నెట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. ఉత్తీర్ణత సాధించిన జిల్లా విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్ష లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉండేలా సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుల రాణి. సముద్రాల హిమ బిందు ఎస్ఎస్సి పరీక్షలో చదువుల కెరటం

ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజా దర్బార్ ఆమనగల్ మండలంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఎస్ఎస్సి పరీక్షల్లో అగ్ర తాంబూలం అగ్రశ్రేణిలో పాస్ అయిన సముద్రాల హిమబిందు ప్రభుత్వ పాఠశాలలకే ఆణిముత్యం హిమబిందుకు 600 మార్కులకు గాను 562 మార్కులు కైవసం చేసుకుని ఆమనగల్ మండలం లోని ప్రథమ స్థానంలో పాస్ అయినందుకు ప్రభుత్వ పాఠశాలలకు వన్నె తెచ్చిన విద్యార్థిని పలువురు విద్యావంతులు కొనియాడారు అదేవిధంగా పాఠశాలల్లో 111 మందికి గాను 98 మంది పాస్ అయినారని మరియు 88% పర్సంటేజీ పాఠశాలలో ప్రావీణ్యం కలిగినటువంటి ఉపాధ్యాయులు బోధన చేసినటువంటి ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు మంచి పేరు వినిపించినటువంటి హిమబిందుకో పట్టణ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య అన్ని వసతులు కల్పించినటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అవలంబిస్తే ప్రభుత్వ రంగాల్లో విద్యకు మంచి అవకాశాలు ఉన్నందున ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి మంచి విద్యార్థులుగా సమాజంలో మంచి గౌరవమైనటువంటి ఉత్తమ విద్యార్థులుగా పేరు సంపాదించుకోవాలని ప్రభుత్వ పాఠశాల ఉ పాధ్యాయులు తెలుపుచున్నారు



# వీరైజ్ డెవలపర్స్ ప్రాజెక్టుకు నియో ఆల్టర్నేటివ్ మద్దతు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్) : నియో గ్రూప్ కు చెందిన అసెట్ మేనేజ్ మెంట్ విభాగం నియో ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజర్స్ నగరంలో వాసవి గ్రూప్ చేపట్టిన భారీ ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ 'అట్లాంటిస్' కోసం వీరైజ్ డెవలపర్స్ కు రూ.300 కోట్ల రుణ ఆర్థిక సహాయాన్ని అందించిందనట్లు ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నార్సింగిలోని అట్లాంటిస్ అనేది రెరా ఆమోదం పొందిన హై-రైజ్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ అన్నారు. ఇందులో ఒక్కొక్కటి 45 అంతస్తులు కలిగిన ఎనిమిది టవర్లు ఉన్నట్లు చెప్పారు. మొత్తం 2,199 నివాస గృహాలు ఉన్న ఈ ప్రాజెక్టులో 2 బీహెచ్ కే, 3 బీహెచ్ కే, 4 బీహెచ్ కే, స్కై విల్లాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో మంచి లాభాలను కోరుకునే గృహ కొనుగోలుదారులకు అట్లాంటిస్ ఒక ల్యాండ్ మార్క్ కమ్యూనిటీగా మారనుందని తెలిపారు.

# పోతంగల్ మండలం ప్రెస్ క్లబ్ ప్రారంభం

పోతంగల్/కోటగిరి.. ఏప్రిల్29 (ప్రజాధర్బార్ ప్రతినిధి) పోతంగల్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం మంగళవారం ప్రారంబొత్సవానికి , కోటగిరి ఎస్సైడి.సునీల్ కుమార్, పోతంగల్ తాసిల్దార్ విష్ణు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, అధికారులు మాట్లాడుతూ, ప్రపంచంలో ఏ చోట ఏం జరిగినా క్షణాల్లో మీడియా ద్వారా తెలుస్తుందన్నారు. జర్నలిస్టులు ప్రతి విషయాలను వార్తల రూపంలో సమాజానికి ప్రజలకు చేర వేయడంలో మీడియా పాత్ర కీలకమైంది. అలాంటి మీడియాను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. గతంలో వార్త పత్రిక రావాలంటే ఒకరోజు పడుతుందన్నారు. ప్రెస్ క్లబ్ సేవలు అద్భుతం అనికొనియాడారు. జర్నలిస్టులు విలువలు కాపాడుతూ-ప్రజలకు మీ యొక్క విలువైన సమాచారం అందించాలని సూచించారు. అనంతరం ఈ కోటగిరి ఎస్సై సునీల్ మాట్లాడుతూ సమాజానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రిక విలేకరులు పనిచేస్తున్నారని, ప్రతి ఒక్కరు ప్రతి విషయంలో కలిసికట్టుగా ఉంటూ మంచి చెడులను గమనించి సమాజానికి చేదోడు వాదోడుగా ఉంటూ, ప్రజలకు, అధికారులకు ప్రతి విషయంలో తోడ్పాటు అందిస్తున్నందుకు ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పోతంగల్ మండల తాసిల్దార్ విష్ణు,




సామాజిక కార్యకర్త ఎం ఏ హకీం, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ, బాల్ ఠాక్రే, పోతంగల్ మండల స్థానిక సర్పంచ్, సంధ్యా హనుమాన్లు, రిటైర్డ్ టీచర్ నాగయ్య, జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పోచిరాం , నాయకులు , పబ్బా శేఖర్, నాగం సాయిలు, సునీల్, ఫిరోజ్, బజరంగ్, మాజీ ఎంపీటీసీ గంగాధర్ , కోటగిరి మండల బిజెపి అధ్యక్షుడు, వేముల నవీన్, రుద్రూర్ మండల అధ్యక్షుడు, హరికృష్ణ ,పోతంగల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అర్జున్, ఉపాధ్యక్షులు గంధపు దత్తు, ప్రధాన కార్యదర్శి వడ్ల సురేష్, కార్యదర్శి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి, యాదవ్, కోశాధికారి, లక్ష్మణ్, గౌరవ సలహాదారులు, నూత్ పల్లి గణేష్, కనుక మేడల శ్రీనివాస్ వాసు , అసోసియేట్ ప్రెసిడెంట్ పాకల గజేందర్, కార్యవర్గం సభ్యులు, భీమ్రావు, రాజేష్, శ్రీకాంత్, అజారుద్దీన్, సద్దామ్, మండలంలోని వివిధ శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు అనంతరం ప్రెస్ క్లబ్ తరపున పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.




# సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరం

## జిల్లా సంక్షేమ అధికారిణి బి.కృష్ణవేణి




వికారాబాద్ జిల్లాప్రతినిధి,ఏప్రిల్29(ప్రజాదర్బార్) ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ అధికారిణి బి.కృష్ణవేణి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొంపల్లి లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిషన్ వాత్సల్య పథకం మరియు జిల్లా మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి బి. కృష్ణవేణి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సంక్షేమ అధికారిణి బి. కృష్ణవేణి మాట్లాడుతూ... రోజురోజుకు సైబర్ నేరాల సంఖ్య అధికమవుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు పాటించాలని,ప్రధానంగా 80 శాతం మొబైల్ ద్వారానే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయ న్నారు. పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలకు ,కొందరు నేరస్తులు మరియు అక్రమాలకు పాల్పడుతున్నారని వాటి పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకుని ఎటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని, బహుమతుల పేరిట వచ్చే ఫోన్ కాల్స్ లకు దూరంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలకు ఆకర్షితులై ఎలాంటి లింకులను ఓపెన్ చేయకూడదని తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జానయ్య, శ్రీనివాసులు మాట్లాడుతూ ....విద్యార్థులు సైబర్ నేరాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇవి ప్రధానంగా బ్యాంకింగ్ మోసాలు, ఓటీపీ అడుగుతున్న ఫోన్ కాల్స్, సామాజిక మాధ్యమాల మోసాల పట్ల జాగ్రత్త లు చెప్పారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, లేదా ఎఎవవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఫోన్లలో ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగూల్ పే, పోన్ పే, కేవైసిలను అప్ డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు సందర్శించకూడదన్నారు. ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న ఆన్ లైన్ మోసాలు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగియుండి బంధువులకు, స్నేహితులకు, ప్రజలకు వివరించాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్ సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరాలకు లోనైన బాధితులు వెంటనే పోలీస్ వారికి సంబంధిత వివరాలు అందిస్తే సంబంధిత అక్కౌంట్లను బ్లాక్ చేయడం జరుగుతుందన్నారు. ఫిషింగ్ , నకిలీ ఈమెయిల్‌లు లేదా మెసేజ్‌ల ద్వారా బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లను దొంగిలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ వరలక్ష్మి, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘువీణ , కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, లీడ్ బ్యాంక్ ఇండియా మేనేజర్ యాదగిరి, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీకాంత్ , డి సి పి యు కౌన్సిలర్ లక్ష్మణ్ సోషల్ వర్కర్, వనమాల, మరియు మహిళా సాధికారత సిబ్బంది వరలక్ష్మి, బాబు చైల్డ్ లైన్ సూపర్వైజర్ ఆనంద్ మరియు మొదలగు వారు హాజరు కావడం జరిగింది.

# కలం వీరుడు దన్నారం రమేష్ జన్మదిన వేడుకలు



రంగారెడ్డి 29 ఏప్రిల్ (ప్రజాదర్బార్):– షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ హోటల్‌లో ప్రజా పక్షం దినపత్రిక షాద్‌నగర్ ఇన్‌చార్జ్ దన్నారం రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకులు గుడిపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, టీయూడబ్ల్యూజే–ఐజేయూ షాద్‌నగర్ ప్రింట్ మీడియా అధ్యక్షులు బూర్గుల ఫణీంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ దన్నారం రమేష్ ప్రతిరోజూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ నిజమైన జర్నలిస్టుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి, తన కలం ద్వారా అన్యాయాలను ప్రశ్నిస్తూ ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లే ధైర్యవంతుడని కొనియాడారు. ఎల్లప్పుడూ చిరునవ్వుతో, ఐక్యమత్యంగా అందరితో మెలిగే ఆయన స్వభావం జర్నలిస్టు సమాజానికి ఆదర్శమని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని బాధ్యతతో, నిజాయితీతో ప్రజలకు చేరవేసే ఆయన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దన్నారం రమేష్ ని శాలువాతో సన్మానించి, ఆయురారోగ్యాలతో పాటు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిరటి శివకుమార్,రంగారెడ్డి జిల్లా ఈసీ సభ్యుడు ఇలియాస్, జగన్, సమీ, సంయుక్త కార్యదర్శి అల్వాల్ దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అండర్ 16 బాలికల ఫుట్బాల్ పోటీలు.

## విన్నర్ గా కరీంనగర్,రన్నర్ గా రంగారెడ్డి జిల్లా జట్లు.

### -క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దారుణాలను పెంపొందిస్తాయి.-

### ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 29(ప్రజాదర్బార్) అస్మిత ఖేలో ఇండియా అండర్ 16 బాలికల రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ మూడురోజుల క్రీడ పోటీలలో బాగంగా పట్టణంలోని స్తానిక సింగరేణి ఠాగూర్ మైదానంలో చివరి రోజైన బుదవారం స్పోర్ట్స్ స్కూల్ రంగారెడ్డి వర్సెస్ కరీం నగర్ జట్లమధ్య జరిగిన హోరాహోరీ లో కరీం నగర్ జిల్లా జట్టు 0-1 స్కోర్ తో రంగారెడ్డి జిల్లా జట్టు పై విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఇరుజట్లమధ్య జరిగిన ఫుట్బాల్ క్రీడను తిలకించి వారి చేతుల మీదుగా విజేత అయిన కరీం నగర్ జట్టుకుబ్ మొదటి బహుమతినీ,స్పోర్ట్స్ స్కూల్ రంగారెడ్డి జిల్లా జట్టుకి రెండవ బహుమతిని అందించారు. అనంతర ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్నే కాకుండా శారీరక ఆరోగ్యాలను, శారీరక దారుద్యాలను పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్,మందమర్రి సీఐ పర్ష రమేష్,మందమర్రి ఏరియా జెనరల్ మేనేజర్ ఎం రాధాకృష్ణ, మందమర్రి ఏరియా ఆర్కేపీ సింగరేణి ఏరియా ఆస్పత్రి సి ఎండీ డాక్టర్ మధుకుమార్ ,క్రీడ నిర్వాహకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి,జిల్లా అధ్యక్షులు ఈశ్వరాచారి,పల్లె రాజు, వద్నాల శ్రీనివాస్,బోనగిరి రవీందర్, పి ఈ టి లు బెల్లం శ్రీనివాస్,దుబ్బ శ్రీనివాస్ ,క్రీడాభిమానులు పట్టణ ఎస్సై జాడి శ్రీధర్,పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో ప్రజల దాహార్తి నివారణకు చలివేంద్రం ప్రారంభం

ఆలేరు, ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బస్ స్టాండ్ సమీపంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడంలో చలివేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సేవాభావంతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత,మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్,వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు,సీఐ యాలాద్రి,కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## -- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు -- మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లు..

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 29(ప్రజాదర్బార్):రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరి ధాన్యం కొనుగోలులో కటింగ్ ఉండదని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని కునారం,మంగపేట ,వెన్నంపల్లి,జాఫర్ ఖాన్ పేట గ్రామాల్లో బుధవారం సింగిల్ విండో,ఐకేపీ మరియు హాకా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్లు మరియు మక్కల కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది అన్నారు.గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు.ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాకు రూ.2, 400,మద్దతు ధర నిర్ణయించిందన్నారు.రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల,డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 22 వేల ఎకరాల్లో రైతులు మక్కాజొన్న పంటను సాగు చేశారని దానికి అనుగుణంగా కొనుగోలు చేపడతామని హామీ ఇచ్చారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.రైతులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గత బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లు అధికారంలో ఉండగా 40 కిలోల బస్తాకు ఐదు కిలోల నుంచి పది కిలోల వరకు వడ్లకు తరుగు పేర వరి ధాన్యం కటింగ్ చేసి రైతులను నిలువునా ముంచారు అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి అయిదు పసలు వరి పండితే ఎక్కడ కూడా గింజ కటింగ్ జరగలేదని వడ్లు తడిసిన,మొలకలు వచ్చిన,రంగు మారిన రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం అమ్మించడం జరిగింది అని అన్నారు.ప్రభుత్వం సన్న వడ్లు పెట్టిన రైతులకు బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు కూడా వరి ధాన్యమును కటింగ్ చేయకుండా సీడ్డు దాన్యమును ఎక్కువ ధర పెట్టి కొనడంతో పాటు అన్ని ఖర్చులు సీడ్ కంపెనీ వారే భరిస్తున్నాడని కారణం



సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు.కెసిఆర్ ఈ రాష్ట్రంలో విద్యుత్ కోత ఉందని తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని,ఎక్కడ విద్యుత్ కోత ఉందో కెసిఆర్ ఏ చెప్పాలని ఇది ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. విద్యుత్ కోతలు ఉంటే ఇన్ని పంటలు ఎలా పండుతాయని అన్నారు.రైతులకు గత పది ఏళ్లలో సాగునీరు అందక ఇబ్బంది పడ్డారని ప్రస్తుతం ఈ సాగునీరు మాకు వద్దంటూ నాకు ఫోన్లు కూడా చేస్తున్నారని రైతుల సంక్షేమం కోసం ఒక్క గుంట ఎండకుండా సాగునీరు అందించాను అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ నబ్బని రాయమల్లు,సర్పంచులు మంతెన రాజయ్య,ఆకుల శ్రీనివాస్,కలవెన రమ,యాదగిరి జోష్ణ,తుల మనోహర్ రావు, రేకుల జ్యోతి – రఘు,డైరెక్టర్లు,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కూనారం సింగిల్ విండో సిఈఓ విజయేందర్, ఉప సర్పంచ్ లు ,వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు సింగిల్ విండో ,ఐకెపి సీసీలు మరియు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు అండగా ఉంటా: బొర్ర రమేష్



యాదాద్రి బీబీనగర్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 29 : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు అండగా ఉంటానని సర్పంచ్ బొర్ర రమేష్ అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. రాయరావుపేట గ్రామానికి చెందిన మహమ్మద్ ఖైరుమా మండల టాపర్ తో పాటు జమీలాపేట పాఠశాల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి ఐదు వేల రూపాయల నగదు అందజేసి ఘనంగా సన్మానించారు. పడమి పాఠశాలలో చదివిన విద్యార్థిని వరిగంటి ప్రవళికకి ఐదు వేల రూపాయల నగదు బహుమతిని అందజేసి సన్మానించారు. మండల స్థాయిలో మూడో స్థానంలో నిలిచి పాఠశాలలో రెండవ స్థానంలో నిలిచిన రంగోల్ల హర్షిత అనే విద్యార్థినికి రెండు వేల ఐదు వందల రూపాయల నగదు బహుమతి, మూడవ స్థానంలో ఉన్న విద్యార్థినిలు బి వరలక్ష్మి, నాలుగు స్థానంలో ఉన్న వెనీలకు నగదు బహుమతితోపాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్కల శివ నాగరాజు గౌడ్, వార్డు సభ్యులు పాండాల వేదన హరిబాబు, బుర్ర సత్యలక్ష్మి వెంకటేష్, కంచి మేకల వెంకట్ కుమార్, తిప్పర బోయిన జంగమ్మ జంగయ్య, చినాల రాజు, ఎర్రంపల్లి ప్రకాష్, రొంపి ఆనంద్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగోల్ల సత్యనారాయణ, నాయకులు యర్కల సుదర్శన్, మహమ్మద్ షరీఫ్, రంగోల్ల నగేష్, వరిగంటి సత్యనారాయణ, డాక్టర్ కృష్ణ, బాల్ శెట్టి, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



రాజాపూర్ ,ఏప్రిల్ 29(ప్రజాదర్బార్): మండల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియం చేసుకోవాలని డీసీసీ వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని, వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలం లోని తిర్మలాపూర్ గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాతృమూర్తి శశికల రెడ్డి తో కలసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ వెంకటేష్ ఏవో ప్రదీప్ కుమార్ ఏఈఓ మహేష్ ఉపసర్పంచ్ రామచంద్ర కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, సీ.నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# హసన్పర్తి మండలం పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

హాసన్ పర్తి ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:హసన్ పర్తి మండలంలో పదవ తరగతి ఫలితాలు విశేషంగా నమోదయ్యాయి. మండలంలో మొత్తం ఉత్తీర్ణత శాతం 99.08గా నమోదై, జిల్లాలో నాలుగవ స్థానాన్ని సాధించడం గర్వకారణంగా నిలిచింది. మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో 8 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించగా, ప్రభుత్వ ప్రైవేట్ కలిపి ఉన్న మొత్తం 37 పాఠశాలల్లో 26 పాఠశాలలు శాతం 100 ఫలితాలు సాధించాయి. ఈ సంవత్సరం మండలంలో మొత్తం 1867 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా, అందులో 1852 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలలో జడ్పిహెచ్ఎస్ వంగపహాడ్ పాఠశాలకు చెందిన డి. అర్పిత 545 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. జెడ్పీహెచ్ఎస్ వంగపహాడ్, దేవన్నపేట, హసన్పర్తి బాలుర పాఠశాల, మల్లారెడ్డిపల్లి, ముచ్చర్ల, పెగడపల్లి, సీతంపేట, సిద్ధాపూర్ పాఠశాలలు 100% ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలిచాయి. అలాగే కేజీబీవీ హసన్పర్తిలో పరీక్ష రాసిన 45 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులై 100% ఫలితాన్ని నమోదు చేశారు. మండలంలోని గురుకుల పాఠశాలల్లో టీఎస్ ఆర్ఎస్ హసన్పర్తి బాలికల పాఠశాలకు చెందిన కే.రోహిణి ప్రియ 580 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది ఈ విజయానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రత్యేక తరగతులు విద్యార్థులపై చూపిన ప్రత్యేక శ్రద్ధ ముఖ్య కారణమని మండల ఏ, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల ఫలితాలను గమనించి, రాబోయే విద్యా సంవత్సరంలో



తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే మెరుగైన ఫలితాలు సాధించగలమని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని ఆయన అన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

బాలానగర్, ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్): పదవ తరగతి ఫలితాలలో బాలానగర్ మండలం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న గౌతమి మండలంలోని అత్యధికంగా 567 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. అలాగే పెద్ద రేవల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శివలింగం అనే విద్యార్థి 565 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానాన్ని సాధించాడు. గురుకుల బాలికల పాఠశాలలో నాగేశ్వరి 564 మార్కులతో మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ లో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీహరి

### తెలంగాణ రాష్ట్రం నుండి మొదటి స్థానంలో ఎన్నికైన క్రీడాకారుడు బండ శ్రీహరి-ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు






రాజాపూర్, ఏప్రిల్ 28( ప్రజా దర్బార్): మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన బండ శ్రీహరి వనపర్తి డిఫెన్స్ అకాడమీ నుండి జాతీయ క్రీడలకు ఎంపికయ్యాడు. పంజాబ్ రాష్ట్రం అమృత్సర్ లో జరిగిన వాలీబాల్ పోటీలలో తెలంగాణ జట్టు నుండి పాల్గొని అందులో తెలంగాణ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రం నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో మల్లేపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారుడు బండ శ్రీహరి పాల్గొని మంచి నైపుణ్యాన్ని కనబరిచి అందరి దృష్టిని ఆకర్షించాడు. అలాగే బండ శ్రీహరి మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని సాధించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రానికి అలాగే గ్రామానికి మంచి పేరు తీసుకురావడం సంతోషంగా ఉందని తెలిపారు.

## కాకతీయ విద్యాసంస్థల విద్యార్థుల ప్రభంజనం



హుజురాబాద్ జమ్మికుంట ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో జమ్మికుంట కాకతీయ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ ఏ సుధాకర్ రావు తెలిపారు, చింతల అనిరుద్ 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించడం జరిగింది 589, 587, 585, 583, 582, 581 మార్కులు సాధించాలని కాకతీయ పాఠశాల స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి మార్కులతో పాటు అనేకసార్లు జిల్లా స్థాయి మార్కులు సాధించి గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్న ఘనత మా పాఠశాలదే, ఈ ఫలితాలకు సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# డ్రగ్స్ నిర్మూలనకు ఉక్కుపాదం

### -మాదకద్రవ్యాల నియంత్రణ సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్,ఎస్పీ కీలక సూచనలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 29: జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా,విక్రయం,వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.బుధవారం మినీ మీటింగ్ హాల్లో నిర్వహించిన మాదకద్రవ్యాల నియంత్రణ సమన్వయ కమిటీ సమావేశంలో ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు.యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ కళాశాలలు,క్రీడా ప్రాంగణాల వద్ద ప్రత్యేక నిఘా అవసరమని సూచించారు.గ్రామ,వార్డు స్థాయి యాంటీ డ్రగ్ కమిటీల పనితీరును బలోపేతం చేసి,అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు.విద్యాసంస్థల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై ప్రత్యేక క్యాలెండర్ రూపొందించి కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓకు సూచించారు.ఎక్సైజ్ శాఖ అధికారులు సరఫరా,నిల్వపై కఠిన తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని అన్ని శాఖలు కలిసి డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ అకాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ కాలేజీలు,ఫ్యాక్టరీలు,గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించవచ్చన్నారు.ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎక్సైజ్



సూపరింటెండెంట్ విష్ణుమూర్తి,డీఈవో సత్యనారాయణ, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ,జిల్లా వైద్యాధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

(ప్రజాదర్బార్ /మహబూబునగర్)మే నెలలో ఎండలు తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి దళితకుండా కావలసిన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరే ట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో మండల స్థాయిలో తరచూ సమావేశాలు నిర్వహించి నీటి సరఫరా సమస్యలు ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎండాకాలంలో తాగునీటి వరదతో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను పర్యవేక్షించి నిరంతర సరఫరా ఉండేలా చూడాలని సూచించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా నీటి సరఫరా ఉన్నప్పటికీ, ఫెయిల్ అండ్ గ్రామాలు, ఎత్తైన ప్రాంతాలలోని తండాలు, హెవిటేషన్లలో నీటి కొరత ఉందని గుర్తించిన కలెక్టర్, అలాంటి ప్రాంతాలను గుర్తించి అవసరమైతే కొత్త బోర్లు తవ్వడం, పనిచేయని బోర్లను మరమ్మతు చేయడం, లక్షించేయడం వంటి చర్యలను పరిచయడమే చేపట్టాలని ఆదేశించారు. నీటి వనరులు లేని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని, గత సంవత్సరం నీటి సమస్యలు ఎదుర్కొన్న గ్రామాలను గుర్తించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ˇ మరియు నీటి అవకాశం ఉన్న ప్రాంతాలకు మాత్రమే ఇవ్వబడతాయి అని తెలిపారు. సమావేశానికి హాజరు అయినా అధికారులకు షోకాజు నోటీసులు: సమావేశంలో ఎన్ని మండల ప్రత్యేక అధికారులు హాజరయ్యారా అని కలెక్టర్ ప్రశ్నించారు. సమావేశానికి గైర్ హాజర్ అయిన అధికారులకు షోటీసులు జారీకి ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు నమ్మకు కేటాయించిన మండలాలను




ప్రత్యక్షంగా సందర్శించి, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎంపీడీవోలతో ఎంపీఓలతో, పంచాయతీ కార్యదర్శులకు సమావేశాలు నిర్వహించి, వేసవిలో నీటి కొరత ఎదుర్కొనే తండాలు, రాబిటేషనులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీటి సరఫరా కొనసాగేందుకు సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ మధుసూదన్ నాయక్, జెడ్పిసిఈఓ, ఇన్చార్ జి డిపిఓ వెంకటరెడ్డి, డి ఆర్ డి ఓ నరసింహులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ జయ బాయి, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మే 1న శిల్పారామంలో మెగా జాబు మేళ

## - పదివేల మంది నిరుద్యోగ యువత పాల్గొనే అవకాశం-మెగా జాబు మేళాలో పాల్గొన్న న్న రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి

మహబూబునగర్ అర్బన్, ఏప్రిల్ 29(ప్రజాదర్బార్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా మే 1న మెగా జాబు మేళ మహబూబ్నగర్ నగరం పెద్ద చెరువు సమీపంలోని శిల్పారామం లో నిర్వహించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. శిల్పారామంలో నిర్వహించనున్న జాబు మేళ స్థలా న్ని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1న నిర్వహించబోయే జాబ్ మేళా తెలంగాణలోనే తొలి మెగా జాబు మేళా అని అన్నారు. హైదరాబాద్ నుండి సుమారు 80 కంపెనీలు ఈ గ్యాప్ మేళాలో పాల్గొనలు ఉన్నాయని, అలాగే జిల్లాలో స్థానికంగా ఉన్న 35 కంపెనీలు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొంటారని అన్నారు. వీరి కోసం దాదాపు 120 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 10,000 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. జాబ్ మేళా ఏర్పాట్లపై మున్సిపల్, యువజన సంక్షేమం, క్రీడలు, పంచాయతీ శాఖ, విద్య, వైద్య, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, ఉపాధి కల్పన అధికారులకు జాబ్ మేళా ఏర్పాట్లకు సంబంధించి చేయవలసిన పనులు, కార్యక్రమాలపై సూచనలు జారీ చేశారు. మునిసిపల్, యువజన సంక్షేమ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని జాబ్ మేళాకు కావలసిన బ్యానర్లు, ఏర్పాట్లను చూసుకోవాలని అన్నారు. టెంట్ లు, కుర్చీలు, టేబుల్లు, తాగునీటి వసుతి, మరుగుదొడ్ల ఏర్పాటు, వంటి మౌలిక



సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే స్టేజ్ ఏర్పాటు, స్టాల్ లలో కావలసిన ఏర్పాట్లను రెవెన్యూ అలాగే జిల్లా విద్యాశాఖ అధికారులు చూసుకోవాలని అన్నారు. ఈ నెలలో సుమారు 100 నుండి 120 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పంచాయతీరాజ్ శాఖ 120 మంది పంచాయతీ కార్యదర్శులను, ఇతర సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థుల నమోదు ప్రక్రియ వీధి సహకారంతో వేగవంతం చేయాలని సూచించారు. జాబ్ మేళా లో మొత్తం 30 కౌంటర్ల ద్వారా రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ నమోదు అనంతరం అభ్యర్థులను హాల్లో కూర్చోబెట్టి, ప్రారంభోత్సవం తర్వాత వివిధ కంపెనీల స్టాండ్ వద్ద ఇంటర్వ్యూలకు అనుమతిస్తారు అని తెలిపారు. ఇంటర్వ్యూ అనంతరం ఎంపికైన అభ్యర్థులకు అక్కడే నియామక పత్రం అందజేస్తారని అన్నారు. మునిసిపల్ శాఖతోపాటు యువజన, క్రీడల శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఎన్. ఐ. సి, పోలీసు, మెప్మా, డి ఆర్ డి ఏ, పరిశ్రమల శాఖ, పంచాయతీరాజ్ శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని యాలని ఆదేశించారు. పోలీసు శాఖ వారు జాబ్ మేళా సందర్భంగా ప్రతి నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు, శిల్పారామం వైపు వెళ్లే రహదారులపై ట్రాఫిక్ నియంత్రణకు తగిన సిబ్బందిని నియమించాలని సూచించారు. ఎన్. ఐ. సి అధికారులను సరైన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, విద్యా ఆరోగ్య శాఖ ను క్యాంపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మే నేజర్ యాదయ్య, జిల్లా, క్రీడల అధికారి రాజశేఖర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతిలో యనమనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### 558/600 మార్పులతో ఎస్ ప్రణీత, 546/600 మార్పులతో మెహ్రూజ్ ఫాతిమా, 543/600 మార్కులతో బీహారని

నవాబుపేట, ఏప్రిల్ 29(ప్రజాదర్బార్):నవాబుపేట మండల పరిధిలోని ఎనమనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అద్భుతం సృష్టించారు. 558/600 మార్కులతో ఎస్. ప్రణీత, 546/600 మార్కులతో మెహరూజ్ ఫాతిమా, 543/600 మార్పులతో బి. హరని లు మండలంలో అద్భుతం సృష్టించారు. పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి ఇటు తల్లిదండ్రులకు అటు పాఠశాలకే కాకుండా మొత్తం మండలానికి పేరు ప్రతిష్టలు తెచ్చారు. ఈ సందర్భంగా ఎలమనగండ్ల గ్రామస్తులతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రముఖులు వారిని అభినందించారు.

